# "శర్వాణి" అనువాద కథల పోటీ

## సూచనలు, నిబంధనలు :

- పోటీకి అందిన కథలు అన్నింటినీ న్యాయనిర్ణేతలందరూ, స్వయంగా, విధిగా చదువుతారు. వివిధ స్థాయిల్లో వడపోతలు ఉండవు.
- అనువాదాలు భారతీయ భాషలకు మాత్రమే పరిమితం.
- అనువాదాలు మూలరచన జరిగిన భాషలోంచి మాత్రమే అయి ఉండాలి.
- కథలు వీలయినంతవరకూ సమకాలీన సమాజ పరిస్థితులకు అద్దం పట్టేవిగా ఉండాలి.
- అనువాదానికి మూల రచయితల అనుమతి పత్రం తప్పనిసరి.
- ఇంతకు పూర్వం తెలుగులోకి అనువదింపబడని కథల అనువాదాలు మాత్రమే పంపాలి. మరే పత్రిక పరిశీలనలో లేదన్న హామీపత్రం జతచేయాలి.
- పేజికి ఒకవైపునే స్పష్టమైన చేతి వ్రాతతో కానీ టైపు చేసి కానీ పంపించాలి. నిడివిపై ఎలాంటి పరిమితులూ లేవు.
- పోటీలో నెగ్గని, సాధారణ ప్రచురణకు స్వీకరింపబడని, కథలను త్రిప్పి పంపడానికి తగినంత పోస్టేజి అంటించిన స్వంత చిరునామాగల కవరును జతచేయాలి.
- బహుమతుల నిర్ణయంపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు.
- పోటీ ఫలితాలు దీపావళి 'రచన'లో ప్రచురింపడతాయి.

### బహుమతుల వివరాలు

| | |
|---|---|
| మూలకథా రచయితలకు | : రు. 500/- చొప్పున |
| ప్రథమ బహుమతి | : రు. 3,000/- |
| ద్వితీయ బహుమతి | : రు. 2,000/- |
| రెండు ప్రోత్సాహక బహుమతులు | : రు. 1,000/- చొప్పున |

కథలు పంపాల్సిన చిరునామా:

**'శర్వాణి' అనువాద కథల పోటీ**

రచన ఇంటింటి పత్రిక

1-9-280/3, విద్యానగర్, హైదరాబాద్ - 500 044.

**కథలు అందాల్సిన చివరి తేదీ : 31 జూలై 2007**

సంపుటి : 7
సంచిక : 4
జూలై : 2007

176

పేజీలు : 100
వెల : రూ. 20/-

రచన ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : ప్రోషిక భర్త్రుక   చిత్రకారుడు : బాలి

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

కూనాయి రేగడి - యార్లగడ్డ బాలగంగాధరరావు 21
మనిషి - మనీషి - మూలా సుబ్రహ్మణ్యం 31
కథాపీఠం కథ :: కాంచన మృగం - చావా శివకోటి 43
అందమైన పువ్వు - తాటిపాముల మృత్యుంజయుడు 48
సముద్రం - ముదిగొండ శివకౌముదీదేవి 54
కథాప్రహేళిక కథ :: ఓదార్పే శక్తి - ఆకెళ్ళ శివప్రసాద్ 61
మరో కాంతం కథ - చీమలమర్రి శ్రీనివాసమూర్తి 65
నా 'లో' వెలుగు - యల్లాప్రగడ 90

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## ప్రత్యేక రచన

వైరాగ్య ప్రసక్తి (కథ) - కవికొండల వేంకటరావు 84

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం 11
సాహితీ వైద్యం - వసుంధర 70
రచనాసమీక్ష 96

## సీరియల్ రచనలు

ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర 12
కలలు కాజేయకు... - శ్రీఉదయిని 35
గ్లేషియర్ - డా॥ మంధా భానుమతి 77

వచ్చే సంచికలో..

సుప్రసిద్ధ రెబల్ రచయిత్రి
వాసిరెడ్డి సీతాదేవిగారి గురించి
విజయలక్ష్మి రామకృష్ణన్ (రాపిడ్ సిటి - సౌత్ డకోటా) గారి
జ్ఞాపకాలు!

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 27612041
**సంపాదకుడు**
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

ప్రతీ రచయితకీ తను రాసిందానిమీద గొప్ప నమ్మకమూ, అంచనాలూ ఉండడం సహజం! అలాగే వారి తాలూకు వారికి కూడా అదేవిధమైన అభిప్రాయం ఉండడమూ అసహజం కాదు. అయితే – ఆయా రచనలు ప్రచురణకు, పోటీలకు పంపబడినప్పుడు ఆ అంచనాలు తలక్రిందులు కావడం కద్దు. అందుకు కారణాలు అనేకం. వాటిలో ముఖ్యమైనవి – వారి రచనల కన్న మిన్నవైన రచనలు పోటీపడడం ఒకటైతే – ఆయా పత్రికా సంపాదకుల, న్యాయనిర్ణేతల అభిరుచి, అంచనాలకు ఆ రచనలు సరితూగకపోవడం మరొకటి. ఇలాంటి సందర్భాలలో కొందరు రచయితలు ప్రచురణ, పోటీ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారం ప్రవర్తించడం అనుచితం, గర్హనీయం కదా! ఇందుకు తాజా ఉదాహరణ –

పది రోజుల క్రితం ఓ రచయిత ఫోన్ చేసి తాను 'కౌముది–రచన' కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కథ చూసేననీ, తన కథ 'ఏ ఊరు మీది?' సంగతి ఏమైందో తెలీదనీ, దాన్ని మరో పత్రికకు పంపాననీ విశదీకరించారు. 'మీరు చూసిన పత్రికలోనే పూర్తి ఫలితాల వివరాలు ఇచ్చాము గదా' అంటే 'అలాంటిదేం లేదే' అన్నారు. మొండివాడు రాజు కన్న




## ఏ ఊరు మీది?

**– జీడిగుంట రామచంద్రమూర్తి**

దాదాపు ఎనిమిదేళ్ళ తర్వాత మళ్ళీ మా ఊరొచ్చాను...!

ఇప్పుడైనా వచ్చేవాణ్ణి కాదు... ఇక్కడ మాకున్న ఇంటిని ఓ షావుకారెవరో కొంటానని ఉత్తరం రాస్తే – ఆ వ్యవహారం పూర్తి చేయాలని వచ్చాను. రాజోలులో బస్సుదిగి, అక్కణ్ణించి ఆటోలో మా ఊరు చేరుకునేటప్పటికి

బలవంతుడు గదా! అందుకే వారిని 'ఇక ముందు పోటీలలో పాల్గొనకండి' అని హెచ్చరించడం జరిగింది. అలాగే 'సంభవామి యుగే యుగే' కథకుడు కూడా 'కౌముది' వారికి తన కథ ప్రచురింపవద్దని మెసేజ్ పంపారట. వీటిలో మొదటిది ప్రోత్సాహక బహుమతి పొందగా, రెండవది సాధారణ ప్రచురణకు ఎంపిక అయింది.

ఇదివరలో ఇలాంటి సంఘటనలే మరికొన్ని సంభవించేయి. ఫిబ్రవరి, 2006 సంచికలో, ప్రచురణకు అంగీకరించిన కథల జాబితాలో ప్రకటించిన 'అద్వైతం', 'అచ్చిరాకపోవడమంటే అదేనేమో!' – 'దృశ్యాదృశ్యం' కథల రచయితలు తమ కథలను ప్రచురింపవద్దని కోరారు. అలాగే 'బతికిన కథ' రచయిత్రి ఆ కథ తన కథాసంపుటిలో వేస్తున్నానని చెప్పి – 'ఫరవాలేదు గదా' అన్నారు. దాని 'ఫరవా ఉంది' అని సమాధానంయివ్వలేము గదా!

ఇదంతా ఎందుకు తలుచుకోవాల్సి వచ్చిందంటే – ఒక కథను టైప్‌సెట్ చేయించడానికీ, బొమ్మలు వేయించడానికీ, కొన్ని వందల రూపాయలు ఖర్చవుతాయి. దానికోసం పడ్డ శ్రమని ప్రక్కన పెడదాం! ఇలా ఒక కథకి ఇద్దరు సంవత్సర చందాదారులు చెల్లించే మొత్తం ఖర్చయిపోతుంటే ఎలా మరి? అందుకే ఇలాంటి నిబద్ధత లేని రచయితల పట్ల కొంత కఠినవైఖరితో మెలగాలనే నిర్ణయానికి వచ్చాము. సాటి రచయితల పట్ల ఇలా ప్రవర్తించాల్సి రావడం బాధాకరమే అయినా తప్పనిసరి అవుతోంది మరి!

శాయి

176

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




'గ్లేషియర్' కథ మొదటే ఆకట్టుకుంది. ముఖ్యంగా పాత్రలు కళ్ళకు కట్టినట్లు వున్నాయి. చిన్నప్పటి శాంత, సత్యంలు యు.ఎస్.లో మొదట కలుసుకోటం అద్భుతంగా పిక్చరైజ్ చేశారు రచయిత్రి. ఒక్కొక్క సంవత్సరంలో జరిగిన మార్పుల చిత్రీకరణ సింప్లీ సుపర్బ్. (క్షమించండి దీనికి సరైన తెలుగుమాట వెంటనే స్ఫురించలేదు). మొత్తానికి పాఠకులందరినీ అమెరికా తిప్పి, వివిధ ప్రాంతాలు చూపుతున్నారు భానుమతిగారు. ఆమెకు అభినందనలు.

***- కె. రమణమ్మ** (విశాఖ)*

మే 2007 'రచన'లో నా కథాసంపుటి మీద దాదాపు 3 పేజీల నిడివిగల ఒక మంచి సమీక్ష ప్రచురించి ప్రోత్సహించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు. "అడ్డదారులు" మీద అంత మంచి సమీక్షనందించిన 'వసుంధర' దంపతులకు ధన్యవాదాలు. తమ సహకారం మరువరానిది.

***- టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి** (మదనపల్లె)*

'రచన' జూన్ 2007 సంచికలోని 4 పేజీలోని 'మూడో కంటి వాడికి తెలియకూడదు సుమా' క్యాప్షన్ గల కార్టూన్ బాపుగారి కార్టూన్‌కు మక్కీకి మక్కీ కాపీ. అన్నీ తెలిసిన మీరే ప్రచురించడం బాధాకరం. 'కరోడ్‌పతి మన ఆరుద్ర' వ్యాసం సరికొత్తగా వుంది. తాతిరాజు వేణుగోపాల్‌గారికి శతకోటి అభినందనలు.

***- టి.యస్.కళాధర్** (గుంతకల్లు)*

*(మీ ఆరోపణ సమంజసమే! మా నిర్లక్ష్యానికి చింతిస్తున్నాము. కార్టూనిస్టులకి మరింత నిబద్ధత, నిజాయితీ అవసరమని ఈ సంఘటన మరోసారి నొక్కి వక్కాణిస్తోంది. - సం॥)*

జూన్ సంచికలో కార్టూనిస్ట్ గోపాలకృష్ణగారు "స్త్రీలపై వివక్ష" పై గీసిన కార్టూన్లు చాలా బాగున్నాయి. తరచు తన కార్టూన్లతో నవ్వుల్లో ముంచెత్తే గోపాలకృష్ణగారు ఆలోచన కల్గించే అద్భుతమైన కార్టూన్లు గీయడంలో కూడా మంచి ప్రతిభ కనపరిచారు. గోపాలకృష్ణగారికి హృదయపూర్వక అభినందనలు.

ఎల్లప్పుడూ కార్టూనిస్టులను ఎంతగానో ప్రోత్సహించే మా 'రచన' ఒక కార్టూన్‌ను ముఖచిత్రంగా ప్రచురించినందులకు ఎంతో ఆనందం కలిగింది. 'రచన' వారికి నా ప్రత్యేక అభివందనములతో..

***- జి. శ్రీనివాస్** (గొల్లల మామిడాడ)*

ఏప్రిల్ 'రచన'లో కారామాస్టారుగారి 'అన్నెమ్మ నాయురాలు' కథ చదివి, నాలుగు ముక్కలు రాస్తున్నాను.

దేశానికి స్వతంత్ర్యం రాక ముందు మొదలై, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని పాలించిన నెహ్రూ ప్రభుత్వం జనానికి మంచి చేకూర్చాలని ఎన్నెన్నో పథకాలు చేపట్టారు. అట్టడుగునున్న జనానికి జీవనాన్ని మెరుగుపర్చుకునేందుకు సాయంగా, గొడ్డూ గోదా కొనుక్కోవటానికి, ఇల్లు కట్టుకోవటానికి, మంచినీటి కోసం చెరువులు తవ్వుకునేందుకు అప్పులు, రాయితీలు యిచ్చామన్నారు. నాయకులు, అధికారగణం ఆ సాయాన్ని జనానికిచ్చినట్లుగా ప్రభుత్వాన్ని నమ్మించి, సొమ్మును స్వాహా చేసిన వైనాన్ని ఎంత చక్కగా రాశారు మాస్టారు - యిన్ని చేసినా వాళ్ళ బతుకులు రాను, రాను దిగజారినయిగాని పైకెదగలేదు. అయితే అధికారగణం, రాజకీయ నాయకుల ఎన్నికల్లోను, ఎన్నికల తర్వాత, వరదలు, ఉప్పెనలు వచ్చినప్పుడు, లక్షలకు లక్షలు బీదా బిక్కికి సహాయం చేయటానికి ప్రభుత్వం ధనాన్ని పేదల పేరుతో స్వంతం చేసుకోవటం మనం చూసిన, నిత్యం చూస్తూన్న సత్యం. దాదాపు 60 సంవత్సరాల తరువాత, బక్కటోళ్ళ జీవితాలు ఎలా వున్నాయంటే, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్న సామెతగా వున్నాయి. రాజకీయదళారీలు, గ్రామ పెత్తందారులు, రాజకీయ చోటా మోటా నాయకుల సంపద కొండంత పెరిగింది. ప్రతివారికి తెలుసు. అయినా ఎవరికి వారే మౌనం.

జాతి జీవితాన్నంతా ఒక చిత్రంలాగా 'అన్నెమ్మ నాయురాలు' కథ మన కళ్ళ ముందుంచారు మాస్టారు. అభినందనలు అందజేస్తున్నాను మాస్టారికి, ప్రచురించిన మీకు.

***- హరిశ్చంద్రరాజు** (హైదరాబాద్)*

ఆ.వె. 'తాతిరాజు వేణు' తనివార నుడివిన
ఆరుద్ర కవిగారి గాన 'కోటి'
నవ్య రీతి నలరె నయనాల పర్వమై
చూడు కూనలమ్మ జూను 'రచన'!

ఆ.వె. 'కోటి' పదములెన్నొ కురిపించు గీతాలు
ఏర్చి కూర్చి నదుమ ఇంపు మీర
మంచి మాట మంతి మరియెన్నో విషయాలు
చూడు కూనలమ్మ జూను 'రచన'!

ఆ.వె. కూనలమ్మ పదము కూర్మితో పలికిన
'కోటి' గీత కవికి కోరి 'వేణు'
నిండు మనసు తోడ నింపె దీవనలెన్నో
చూడు కూనలమ్మ జూను 'రచన'!

ఆ.వె. రమ్యమైన వెన్నో రసతుల్య గీతాలు
రామలక్ష్మి భర్త రాసి పోయె!
వాటిలోన కొన్ని వాసికెక్కిన వాయె
చూడు కూనలమ్మ జూను 'రచన'!

***- ఎమ్మెస్వీ గంగరాజు** (బరంపురం)*

జూన్ సంచిక 'సాహితీవైద్యం'లో ముందుమాటలో 'ఫ్యాక్షనిజం సినిమాల్లోని అబద్ధాల్ని వాస్తవంతో సరిపోలుస్తూ రాయలసీమ వాతావరణంలోని సుహృద్భావం పునాదిగా కథలు - సినిమాలు - నవలలు రావాలి. రంగనాయకమ్మ రామాయణ విషవృక్షం తరహాలో సినిమాలపై విమర్శనాత్మక గ్రంథాలు రావాలి' అన్నారు. ఇంతవరకు

బాగానే ఉంది. కాని 'రామాయణ విషవృక్షం తరహాలో సినిమాపై విమర్శనాత్మక గ్రంథాలు రావాలి' అనటం సమంజసంగా లేదు. హిందువులకి తమ మత గ్రంథాలని గాని, పురాణాలు వగైరాలని గాని ఎవరికి తోచిన రీతిలో వారు విమర్శించే హక్కు ఉంది. నమ్మినా నమ్మకపోయినా ఇతర మతాలలో ఈ విధంగా విమర్శించే హక్కు లేదు. వారి మతగ్రంథాలని గౌరవిస్తారు. వారికి నమ్మకం లేకపోయినా హిందువుల మాదిరి బజారుకి ఎక్కరు. మత పరంగా వారిలో ఐక్యత ఉండటానికి ఇది ముఖ్యకారణం. నమ్మకం లేకపోతే మీ యిష్టం. కాని ఇలాంటి విమర్శలు ఎందుకు? రామాయణ విషవృక్షంలో కేవలం పనిగట్టుకొని ఎన్నో ఏండ్లనించి ఆరాధింపబడుతున్న రామాయణాన్ని విమర్శించారు. ఆ మాటకొస్తే ఏ మత గ్రంథమూ విమర్శలకు అతీతంగాదు. ఫాక్టనిజం ఎండగడ్తూ పుస్తకాలు వస్తే సరిపోదా? రామాయణ విషవృక్షం లాంటివి ఎందుకు? ఇకపోతే సినిమాల్లో చూపించే ఫ్యాక్షనిజానికి, రాయలసీమకి యధాతథంగా ఏమి సబంధం లేదు. కక్షలు, కార్పణ్యాలు, కుట్రలు, కుతంత్రాలు రాజుల కాలం నించి వస్తున్నాయి. సినిమా వారికి కావలసింది డబ్బు. నిజానిజాలతో వారికి సంబంధం లేదు. ఉదాహరణకు ధనవంతులు అందరూ దుర్మార్గులు. కాయకష్టం చేసుకునేవారు, శ్రమజీవులు అందరూ నిజాయితీపరులు. నూటికి తొంభై సినిమాలు ఈ సూత్రంపై ఆధారపడి ఉంటాయి. ఇది నిజమా? అర్థసత్యం. దీని వెనుక ఉన్న సైకాలజి ఏమిటి? సినిమాలు చూపే వారిలో అధిక సంఖ్యాకులు ధనవంతులు కారు. కనీసం సినిమా చూసినంతసేపైనా 'మనం మంచివాళ్ళం. మనని ధనవంతులు పీడిస్తున్నారు. వీరికి శాస్తి కలగాల్సిందే' అనే భావన పనిచేస్తుంది. హీరోగారు ధనవంతుల్ని తన్నినప్పుడు, చంపినప్పుడు చప్పట్లు కొడ్తారు. ఇక రెండవది మనిషి ఎంత నాగరికుడైనా దుర్మార్గం, ప్రతీకారం, పగ అంతర్లీనంగా ఉంటుంది. వీటిలో ఏమీ మార్పు లేదు. సంస్కారం, నాగరికత ముసుగులో నివురు కప్పిన నిప్పులాగా ఉంటాయి. తనకు చేతగాని పని ఇతరులు చేస్తే సంతోషిస్తారు. తాను యజమానిని కొట్టలేదు. ఎవరినైనా కొడ్తే తృప్తిపడ్తాడు. ఇంతకు చెప్పవచ్చిందేమంటే సినిమాలపై విమర్శ గ్రంథాలు పనిచేయవు. డబ్బు సంపాదనకి, మానవ నైజాన్ని కాష్ చేసుకునేది సినిమా. సెన్సారు వాళ్ళని తృప్తిపరచటానికి అక్కడక్కడ నీతి, ధర్మం లాంటి వాటిని మురికి కాలవపై సెంటు చల్లినట్లు చల్లుతూ ఉంటారు.

'మనిషిలో మనిషి' కథ బాగుంది. కాని రాజు ఉద్యోగం వదలి వెళ్ళిపోయే వరకు అతని ఫైలు చూడకపోవడం అసహజంగా ఉంది. 'మోహం – పాశం' కథ బాగుంది. రావణాసురుడి మొదలు మూర్తి వరకు జరుగుతున్న కథ ఇదే.

**– కె. రామారావు** *(హైదరాబాద్)*

## రచన శాశ్వత నిధి

**ఈ** ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు




# కాంచనమృగం

*స్త్రీ పురుషుణ్ణి కాంచన మృగంగా గుర్తిస్తే అది పురుషులకు గర్వకారణం కాదు. ఎందుకంటే మనిషికి మృగం అననది బిరుదు కాదు”* – వసుంధర

సంతృప్తిగ ఉన్నవాడు – ఎన్నడూ లేనివాడు కాదు.

అసంతృప్తి జీవి ఎన్నడూ ఉన్నవాడు కాలేదు.

అసలు మనిషిన ఉన్న స్వభావమే. తీపిని రేపడం – చేదును మిగల్చడం అనిపిస్తది.

◆ ◆ ◆

మబ్బులు – నల్లబారి నీళ్ళ కుండల్లా ఉన్నాయి.

నెమ్మదిగ కదులుతున్నవి. అప్పుడప్పుడూ సన్న మెరుపు తీగలా మెరుపులు.

ఎక్కడో వాన పడ్డది. వాన నీటితో, నేల తడిచిన, వాసన, గాలిన వస్తున్నది.

వాతావరణం రాను రాను చీకట్లను కమ్ముతున్నది.

దానికి తోడు గాలి. ఇంకా చల్లగా, మెల్లగ.

ఎక్కడయినా వాయుగుండంగానీ లేవ లేదు గదా!

ఋతుపవనాల ప్రభావంతో గతకాలంలో వర్షాలు పడ్డాయనడం నిజం.

పదేళ్లుగ అవి బలహీనపడి, నేలను తడపలేకపోవడమూ నిజమే. నీరు అక్కడక్కడ చేరిందీ అంటే అది తుఫాన్ల వల్ల మాత్రమే అన్నదీ నిజమే. అకాల వర్షాలపైనా, 'తుపాన్ల'పైనా ఆశపడి ఎదురుచూడలేము గదా!

◆ ◆ ◆

ఆఫీసు వదిలే టైమయింది–

మబ్బుల స్థితిని గమనించిన వారు కాస్త ముందుగానే వెళ్ళిపోయారు.

చేస్తున్న పని పూర్తిచేసి – లేచేసరికి ఆఫీసు వదిలి పది నిముషాలయింది.

టేబులు సర్ది – లాక్ చేసుకొని ఆఫీస్‌ను వదిలింది పార్వతి –

చేతి గడియారం చూసుకున్నది. మెట్లు దిగింది. బహుశా సిటీబస్సు అందవచ్చు. అనుకుంటూ చకచకా గేటు దాటింది. రోడ్డెక్కుతూ పైకి చూసింది. సూర్యాస్తమయం అయిందో లేదో అన్నంత ఇదిగ – చీకటి బారి ఉన్నది.

మబ్బులు చిందర వందరగ కదులుతున్నయి. కదలికన 'వడి' లేదు.

మధ్య మధ్యన ఉరుములూ మెరుపులూను.

బస్సుస్టాపు – దగ్గరవుతుండగా 'డప్' మని ఒకటి రెండు వాన చినుకులు తలపై పడినయి.

ఆగింది 'పార్వతి'

పైకి మళ్ళా ఒకసారి చూసి అడుగుల్ను వేగంగా కదిపింది.

బస్సు స్టాండులో దూరింది.

గాలి వేగం ఈ కొద్ది సేపటిలోనే పెరిగింది.

సన్న తుంపర ఆరంభమైంది.

చావా శివకోటి

చినుకులు పడకుండా వారకు జరిగింది.

బస్సుగానీ – ఆటోగానీ – వస్తుందేమోనని తోవ వైపు చూసింది.

చాలా వస్తున్నాయి.

వేగంగా వెళ్తున్నాయి.

తను రోజూ ఎక్కే సిటీబస్సు బహుశా వెళ్ళిపోయి ఉంటుంది. తనతో పాటు ఎక్కే వాళ్ళు ఎవ్వరూ కనిపించలేదు.

'త్వరగ ఏదైనా వస్తే బాగు' అనుకున్నది.

చినుకులు పెరుగుతున్నా – తోవ వైపే గమనించసాగింది.

ఓ మోటారు సైకిలు ఆగింది.

తను వెళ్ళాల్సిన దిశకు వెళ్ళేదే.

బైకతను 'వస్తారా?' అన్నట్టుగ చూసాడు.

బొత్తిగా చూసిన మొఖం కాదు. వేరే వైపు ముఖం తిప్పుకుంది.

చిన్నపాటి 'విజిల్' వేసుకుంటూ వెళ్ళిపోయాడు ఆబగ చూస్తూనే.

వెళ్తూనే తన కళ్ళద్దాల నుంచి – ఆ ముసుగున తననే చూడడం కనిపించింది.

బైకు వేగం పుంజుకొంటుండగా 'ప్లీజ్... ప్లీజ్' అంటూ ఎదురు పడిన ఓ వ్యక్తి – ఆపాడు. అతడు సోౢ చేయగానే ఎగిరి వెనకాతల కూర్చుని, బ్రతిమిలాడుతున్నాడు. ఆపి దింపిపోతాడేమోననిపించింది.

ఏదో ఆసుపత్రికని బ్రతిమాలినట్టుంది. వెళ్ళిపోయాడు. 'సరే' అంటూ

నవ్వొచ్చింది పార్వతికి –

తన్ను అయాచితంగా పిలిచాడు.

**కథాపీఠం పురస్కారం పరిశీలనకై కథలకు ఆహ్వానం!**

ప్రతీనెలా ఒక కథకు 'కథాపీఠం' పురస్కారం (రు. 1,116/-) అందజేస్తున్నాము. పాత, కొత్త రచయితలన్న తేడా లేకుండా నిర్దేశించుకున్న కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కథలను ఎంపిక చేస్తూ వస్తున్నాము. కొంతకాలంగా 'ఈ శీర్షికకు ప్రత్యేకంగా కథలు పంపవచ్చా?' అని కొందరు రచయితలు అడుగుతూ వస్తున్నారు. తప్పకుండా! 'కథాపీఠం' పురస్కారానికి తగినవనుకున్న కథలను రచయితలు ప్రత్యేకంగా పంపవచ్చు. పురస్కారానికి సరిపోవనుకున్న కథలను సాధారణంగా ప్రచురించడానికి ఇష్టపడేవారు మాత్రమే ఈ శీర్షికకు కథలు పంపాలి. హామీపత్రం, స్టాంపులంటించి స్వంత చిరునామా గల కవరు జతచేయడం వంటి నిబంధనలు మామూలే!

మంచి కథలకు పురస్కారం ఇవ్వాలనే మా అభిలాషకు రచయితల సహకారం లభిస్తుందనే మా నమ్మకం!

– సంపాదకుడు

అక్కడున్నతను బ్రతిమాలుతుంటే అసహనంగా మెదలడం – చిరాకూ కనిపించింది.

నవ్వొచ్చింది.

పెద్దగానే నవ్వింది.

'ఎవ్వరూ లేదు గదా!' అనుకొంటూనే చుట్టూరా చూసింది.

కొంచెం వాన పెరిగింది. చలి పెరిగింది.

ఈదర గాలి పెరిగింది.

ఈ రెండూ పెరిగాక చీకటీ కూడింది. వాన ఇంకా పెద్దదవదు గదా! అనుకుంది.

'అవుతదేమో? ఇవ్వాళ వస్తుందను కోలేదు. పగటి దాకా 'పెళపెళ' ఎండేనాయ – ఏమిటి ఆలోచనలు? అనుకుని కాస్త వంగి రోడ్డేపు చూసింది.

బస్సేదయినా, గబుక్కున వస్తే బాగు అనుకుంది.

మొఖాన జల్లు పడ్డది. వెనక్కి జరిగింది. ఉలిక్కి పడి ఆగింది.

వెనుక ఎవరో ఉన్నారనిపించింది. గుండె దబుక్కుమన్నది. ఒళ్ళు చలిన ఇంకా బిగుసుకున్నది.

'ఇప్పటి దాకా చూసాను గదా! కనిపించలేదేం? తన తొందరన తనుండ బట్టా?'

మళ్లా ఆగి చూసింది. ఉన్నాడు. మగాడే. కాని ఓ కాలు ఉన్నట్టు లేదు. చంకన కర్ర ఉన్నది. మనిషి మాత్రం ద్రుఢంగానే ఉన్నాడు. దేగ కళ్ళతో తననే గమనిస్తున్నట్లుగా అనిపించింది. ఛ. తనే. తనే. తనవైపు చూస్తూ గమనించలేకపోయింది.

'కాలు లేకున్నా మనిషికి వయస్సూ మనస్సూ ఉన్నాక కోరిక ఉంటుంది గదా!'

తన ఆలోచనా సరళికి, తనకే నవ్వొచ్చింది.

అతనూ తన లానే. ఆటో కోసమో, లేక బస్సు కోసమో చూస్తుండొచ్చు గదా! లేదా చినుకులు పడుతున్నాయ్ గనుక తలదాచుకునేందుకు వచ్చి ఉండొచ్చు గదా!

ఇంకా వానజల్లు పెరుగుతున్నట్టుగా అనిపించింది. ఎందుకో గాని గుండెనున్న 'దడ' తగ్గింది. అప్పుడప్పుడు కన్ను చెదరే మెరుపులు. ఉరుములు జోరు మాత్రం తగ్గింది. – ఈ ఆలోచనలిలా సాగుతుంటే– జల్లు అరకొరగా తడుపుతూనే ఉన్నది.

వాహనాలు అటూ ఇటూ పడగెడుతూనే ఉన్నాయి.

ఒక్కటీ, ఆగే జాడ కనిపించలేదు.

తిరిగి వాచ్ చూసుకున్నది.

'ఇప్పుడొచ్చే బస్సు రావాలి గదా!' అనుకుంది తనలో.

తడి బట్టలు, వంటి కంటుకున్నవి.

సిగ్గూ, భయము, కలమెలిగి తనను తాను చూసుకున్నది.

ఇంకా పూర్తిగ తడవలేదు. తడిస్తే – అమ్మో!

చూసే వారి చూపులు. బట్టల్ని దాటి కదుస్తయి.

వాళ్ళ మనస్సు ఇంద్రధనస్సవుతది.

అదీగాక తను నిజంగా అందమైంది.

'నిన్ను చూస్తే మాకే ముద్దెటుకొని వాటేసుకోవాలనుందే' అని నాగ చాలా సార్లంది.

సంస్కారయుతమైన నడక, మంచి ఛాయ, చెదరని నవ్వు, విశాలమైన ..... అందాన్నినుమడింపచేసే ముక్కు.

నిజానికి ప్రతి కదలికా ఎదుటి వారి ఊహలకు రెక్కల్నిస్తయి. ఆ కలలు, అలలు – చాలా లుకమక చేస్తయి. అందుకే

## కథాపీఠం పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు **'కథాపీఠం పురస్కారం'** (రు. 1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచురణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరపునగానీ, తమవారి తరపునగానీ అందజేయవచ్చును. అందుకుగాను రు. 1300/- పంపవలసి ఉంటుంది.

-సం.

సాధ్యమైనంత వద్దికన ఉంటుంది.

ఒక్కోసారి ఆలోచనన పడినప్పుడు. తనకూ చాలా యిష్టాయిష్టాలు మెదుల్తయి. భానుమతి పాట బాలమురళి థిల్లానా – కోయిల కూత – లేగదూడ గెంతులూ – గోపీచంద్, బాపిరాజు నవలలు – గ్రీష్మఋతువూ – అమ్మ వడి – నాన్నతో ఆయన చిటికెన వ్రేలు పట్టుకొని వెంట నడవడం – అత్తమ్మను కవ్వించగా, తినే మొట్టికాయలు – బామ్మ ఆనందంగ మెటికలిరవడం – బుజ్జెమ్మ మనమరాలి బోసినవ్వూ.

'అమ్మో' జల్లు పెరిగింది.

రావాల్సిన బస్సు రాలేదు అనుకొని, చినుకులను లెఖ చేయక బాట వైపు చూసింది. ఛ! అసలీ ఆలోచనలేమిటి? అనుకుంటూ కుంటతన్ని చూసింది. అతనూ చూస్తున్నాడు. అదిగో బస్సు. ఆఁ! అది మా వైపు వెళ్ళేదే – దగ్గరయింది. అవునవును అదే. రానే వచ్చింది. ఆగింది. గబుక్కున ఎక్కింది – దిగే ఇద్దరు దిగగానే – బస్సు కదిలింది. ఎక్కేలోపూ కొంత చినుకులకు తడిసింది. పర్సు తీసి కండక్టరుకు పైసలి చ్చింది. అతనేమో చాలా లావుగ ఉన్నాడు. పైగా బాన పొట్టపైన టక్ – తను ఆడపిల్ల నన్న ధ్యాస ఆ మానవుడికి కల్గినట్టు లేదు. నెట్టుకుంటూ వెళ్లాడు. ఆ వెళ్ళడాన్ని ప్యాసింజర్లు చూస్తున్నారు. ఇద్దరి కళ్లలో – తమకా అదృష్టం కలగలేదనే భావనా కనిపించింది. తడిసిన బట్టల నుంచి ఇంకా ఏదో ఆశిస్తున్నట్టున్నయి వారి చూపులు. సరిగ్గా కూర్చుని కూడా అప్పుడప్పుడు చూపులు వాడిగ వేడిగ. అంతా ఇరవై నిముషాల ప్రయాణం. నాల్గు స్టాపులు. అయిదో స్టాపున దిగడమే! ఈలోపు రెండుసార్లు కండక్టరు 'టిక్కెట్ టిక్కెట్' అంటూ బిగ్గరగ అరిచాడు. తను ఎంత అందగత్తె అయినా, అరకొరగా తడిసి ఉన్నా, ఆ మానవుడు మాత్రం తల తిప్పి నన్ను చూడలేదు – నడక తప్పి.



# స్మృతి

## కిడాంబి రఘునాథ్ గారిని గురించి నాల్గు మాటలు



ఎప్పుడూ ఏదో చేయాలనే ఉత్సాహంతో ఉరకలు వేస్తూ అందరూ తనవారే అనుకునే మనిషి రఘునాథ్.

"మనం ఏదైనా చేయాలనే పట్టుదల ఉంటే సాధించగలం" అనే ధీమా గల స్వభావం అతనిది. ఏ సమయంలో ఎవరికి, ఏ సహాయం కావాలన్నా ముందుకుఱికే రఘునాథ్ 59 సంవత్సరాలకే తన భార్య, కూతురు, అల్లుడు, మనవణ్ణి తీరని వేదనకు గురిచేసి ఇహలోకాన్ని వదిలిపెట్టారు (అక్టోబర్ 25, 2003).

రఘునాథ్ జూన్ 4, 1944లో వనపర్తి అనే చిన్న గ్రామంలో కిడాంబి నరసింహాచార్లు, అంబుజమ్మ గారలకు జన్మించి, హైదరాబాద్‌లో 1964లో ఎం.ఎస్‌సి ఫిజిక్స్ చేసి, కాన్పూర్ ఐఐటిలో మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో ఎం.టెక్. పూర్తి చేశారు. అమెరికాలో పిహెచ్.డి. చేసి సోలార్ ఎనర్జీ ఫీల్డ్‌లో పనిచేసి, ఇండియాతో పాటు సుమారు నలభై దేశాలకు సోలార్ ఎనర్జీ ఎక్విప్‌మెంట్ సప్లై చేసి వ్యాపారం చేశారు.

తెలుగు భాషన్నా, సాహిత్యమన్నా విపరీతమైన మమకారం. 1984లో అమెరికాలో 'తెలుగుజ్యోతి' పత్రికకు లైఫ్‌టైమ్ ఎడిటర్‌గా నియమితులై పత్రికను సుమారుగా 20 సంవత్సరాలు ధారావాహికంగా నడిపారు. తెలుగు సంస్కృతి, సాహిత్యాభివృద్ధి కొరకు ఎంతోపాటు పడి, వివిధ రంగాలలో నిష్ణాతులైన కళాకారులని ఇండియా నుండి పిలిపించి వారి కార్యక్రమాల్ని విజయవంతంగా ఏర్పాటుచేశారు.

హైదరాబాద్‌లో వేగేశ్న పద్మావతి హేండీకేప్డ్ సంస్థ యొక్క వ్యవస్థాపనకు ఎన్నో విధాలుగా కృషి చేసి, చేయూతనిచ్చిన దాత రఘునాథ్.

ఇంకా ఎన్నో చేయాలని ప్రణాళికలు వేసుకొని దైవమొకరకంగా తలచగా వెళ్ళిపోయిన ఆయన స్మృత్యర్థం 'రచన'లో జూన్, జులై, ఆగస్టు నెలల్లో ప్రచురింపబడే కథలకు పురస్కారం అందజేయాలనే ఈ చిన్న ఆలోచనను అమలులో పెట్టారు - ఆయన భార్య ప్రభ రఘునాథ్, కూతురు ఉష కిడాంబి, అల్లుడు శ్యాం పెరంగూర్.

---

తోటి మనిషి స్పర్శ అతనికి ఏ భావననూ కలుగజేయలేదనిపించింది.

అసలేమిటీ ఆలోచనలు...?

ఇలా ఆలోచనలు కూడదు గదా?

వాడెంత తమిళ హాస్య నటుడిలా ఉన్నాం తన స్పందన తప్పుగదా!

బస్సు ఆగింది.

తను దిగే స్టాపే. చకచకా దిగింది. వాన, తుంపరగా మారింది.

ఇక్కడ నుండి ఇల్లు చాలా దగ్గర.

చీరను కప్పుకుని అడుగులు కదిపింది.

కరక్టుగ అయిదో నిముషాన గేటు ముందుంది.

దాన్ని జరిపి లోనకు నడిచింది.

వరండా ఎక్కి చెప్పులను మూలకు విసిరింది.

'వచ్చావా? పైగా వర్షం. నీ కోసమే చూస్తున్నాను' అంది అమ్మ - తల మీదనున్న బండను క్రిందకు గిరాటేసి తేలికగా ఊపిరి పీల్చుకున్నట్టుగ.

'నేనేమన్నా పసిదాన్నా? తోవ తెలిదా? మారు పడిపోతానటే' అని నవ్వి, 'అమ్మా.. నేను పోస్టు గ్రాడ్యుయేట్‌ను. నే చేస్తున్న ఉద్యోగం పోలీసు కమీషనర్ ఆఫీసున. నా వయసిప్పుడు ఇరవై మూడు దాటి నాలుగొచ్చింది. ఒక్క చదువే కాదు. దానితో పాటు ఇంత ఇంగితాన్ని కూడా మీ పెంపకాన నేర్చుకున్నాను' అంది.

'చీకటి పడింది. పైగా వాన. రోజుటి కంటే ఘంటపైగా ఆలస్యం. ఏదైనా ఆటో పట్టుకొనైనా రావచ్చు గదా!' అంది విసుగ్గా.


మీ ఊళ్ళో
దొరకడం లేదా?
తరణోపాయం?
చందాదారులుగా
చేరడమే!


'దొరకొద్దటే?'

'ఇట్టాటప్పుడు పైసలు చూసుకోకూడదు. ఏమిటో ఈ పిల్లలు' అంటూ లోనకు నడిచింది.

'అమ్మా! నాన్నేడి?' అడిగింది, మొఖం కడుక్కుని తుడుచుకుంటూ.

'ఆయనా రాలేదు తల్లీ!' అంది నిష్ఠూరంగా.

'అందుకే గేటు దగ్గర నిల్చుని ఉన్నావా?' అని నవ్వింది.

'నువ్వొస్తే చాలుగా! ఆడపిల్లవి. ఆయనదేముంది?'

'అమ్మా, మనముంటున్నది ఊళ్ళోనా? అడవిలోనా?'

'ఊరే ఇది! అందుకే భయం. జంతుజాలం ఆకలయినప్పుడే వేట ప్రారంభిస్తయి. మనం మనుషులం గద! వాటికి మృష్టాన్న భోజనం మెక్కాక కూడా ఆకలి చల్లారదు. కొత్త రుచుల కోసం

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# సముద్రం

కాలం తనతో మార్పులని తెస్తుంది. అది అభిలషణీయం కావచ్చు. కాక పోవచ్చు. కాని మార్పు చాలాసార్లు అని వార్యం అవుతుంది. కాలాలను తట్టుకొని నిలచి ఉండే అస్తిత్వాలు ఉన్నాయా?

అస్తిత్వాలు కూడ కాలం తెచ్చే మార్పులకు లోనయి రూపాంతరీకరణ చెందుతాయి. నీరు ప్రదేశాన్ని బట్టి, తన పరిమాణాన్ని బట్టి రూపాన్ని మార్చుకున్నట్లు అస్తిత్వాలు బహురూపాంతరాలు చెందినా వాటి సహజ లక్షణం, మూలతత్త్వం, సారం మాత్రం మార్పు చెందదు. ఆ విధంగా అస్తిత్వాలు మార్పు చెందుతూనే, మార్పు చెందకుండా శాశ్వత తత్త్వాన్ని కలిగి ఉంటాయి.

ఇది ఒక అభాస.

పరస్పర వ్యతిరేకమైన అంశాలు ఒకే చోట ఒనగూడటాన్ని అభాస అంటారు.

అస్తిత్వాలు పరిరక్షింపబడాలంటే క్షేత్రం అవసరం.

బహుళ అస్తిత్వాలు, భిన్న అస్తిత్వాలు వ్యవస్థీకృతమై ఉండేటట్లు సంస్థాపించిన సిస్టమ్‌ని పరిరక్షించుకోకపోతే, అస్తిత్వాలు పరివ్యాప్తం, పరిరక్షితం కావు.

గతంలో ఆ విధంగా నిర్మించిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వ్యవస్థని గ్లోబలైజేషన్ కొల్లగొడ్తోంది. ప్రాణులు, వస్తుగతాంశాలు తమ సహజ ధర్మాన్ని పాటించడానికి, వాటి జీవధర్మం పరిరక్షింపబడటానికి, సాఫల్యం పొందటానికి నూతన మానవ నిర్మాణానికి అమల్లో ఉన్న వ్యవస్థలు దోహదం చేయాలి.

కాని ఇందుకు విరుద్ధంగా అమల్లో ఉన్న వ్యవస్థలు ధ్వంసమై, ప్రత్యామ్నాయాలు ఏర్పాటు కాని విషాదాన్ని, ఆ సంఘటనల విషాద ప్రతిఫలనాలని ఆ గ్రామంలో నేను చూసాను.

లంకెలపల్లె ఒక సముద్రతీర గ్రామం. విశాఖ దగ్గరలో ఉన్నది. మిత్రుడు రజనీకాంతరావు నగరంలో ఒక ప్రముఖ పత్రికా సంపాదకుడు. ప్రత్యేక సంచిక కోసం నన్ను ఒక వ్యాసం వ్రాయమని కోరాడు. ప్రశాంతంగా రాసుకుందామని నేను విశాఖ నుంచి లంకెలపల్లె వచ్చాను. ఇక్కడ నా బాల్య స్నేహితుడు శివానంద రావు ఉంటాడు. అతడి ఇంట్లోనే నాకు వసతి. చిన్న గ్రామంలో అందమైన మిద్దె ఇల్లు.

నేను రాజకీయ శాస్త్రంలో ఎం.ఏ. చదివి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాను. నాటక కర్తగా నాకు ఆంధ్రదేశంలో బాగానే పేరుంది. అప్పుడప్పుడూ వ్యాసాలు వ్రాస్తుంటాను. "సుందరమూర్తి మంచి రచయిత" అనిపించుకున్నాను.

సుదీర్ఘమైన దేవదారు వృక్షం వంటి తీరరేఖపై ఒక అందమైన గిజిగాడి గూడు వంటిది ఈ గ్రామం. గిజిగాడి గూడు అని ఎందుకు అన్నానంటే ఆ పక్షి గూటిలో ఉండే ఇంజనీరింగ్ నిర్మాణ కౌశలం మన గ్రామీణ వ్యవస్థలో ఉన్నది. అందులో రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలు ఒకదానితో ఒకటి ఇంటర్ ట్వైన్ అయిన విధానం నాకు ఆశ్చర్యం కలిగించేది.

ట్రంకు రోడ్డుకి కొంత దూరంలో ఉన్న ఈ గ్రామంలో ప్రధాన జనాభా మత్స్యకారులది. ఇంకా ఇతర గ్రామీణ వృత్తులవారు కూడా కొందరున్నారు. శివానందరావు వ్యవసాయం వున్న రైతు. తండ్రి ఇచ్చిన పొలాలు చేయిస్తూ ఇక్కడే ఉన్నాడు. వాళ్ళింట్లో మేడ మీద గదిలో నా బస. గది కిటికీ నుండి నీలి సముద్రపు అలల ఘోష వినిపిస్తూ, ఆ పల్లెలోని నిశ్శబ్దాన్ని అందంగా భంగపరుస్తూ ఉంటుంది.

వాలు కుర్చీలో పడుకుని, "అస్తిత్వవేదన" గురించి వ్యాసం వ్రాస్తున్నాను. ఆలోచనలు పరిపరివిధాలుగా పోతున్నవి. నా ప్రాణమిత్రుడు, కవి ఆనంద భాస్కరం. నిరంతరం నా మదిలో అంతః ప్రవాహంగా మెదలే ఒక భావుక వ్యక్తి. ఎప్పుడూ తనలో తానే ఏదో ఆలోచిస్తూ, నవ్వుకుంటూ, పాడుకుంటూ ఉంటాడు. అడవుల వెంట, నదుల వెంట, సాగర తీరాల వెంట అలుపెరగని, గమ్యమెరుగని ప్రయాణాలు

ముదిగొండ శివకౌముదీదేవి






చేస్తుంటాడు.

ఎందుకంటే అతడొక పర్యావరణ కార్యకర్త. ఎప్పుడూ ప్రకృతితో కలిసిపోతూ, ఏవో పచ్చని పనులు చేస్తూ, చేయిస్తూ వుంటాడు.

సముద్రం గురించి ఒక కవితలో ఇట్లా వ్రాసాడు –

*"వేయి వృక్షాలున్న అరణ్యం వలె*
*నవనిధులున్న అవని వలె*
*నవరసాలున్న జీవితం వలె ఒక సముద్రం –*
*మానవ సమూహాల హృదయవేదన తన ఘోష*
*ప్రాణికోటికి అది ప్రాగ్దిశ*
*యుగాల నాటి అన్వేషణలకు ఉష*
*శతాబ్దాల నాగరికతల శ్వాస*
*కాలాలు దాటి వచ్చిన మన ఆశ" – అని.*

అది నిజం.

సముద్రం నిరంతర పరిశీలనకు సంకేతం. మనిషి ఉత్థాన పతనాలకు ప్రతీక. సాగరమందలి కెరటాలు మనిషి ఆశ, నిరాశలకు ఒక భౌతిక సంకేతంగా ఉంటాయి. సముద్రం ఒక సజీవ ప్రపంచం.

ప్రాణులకు నీటి ఇల్లు.

అన్వేషిస్తే ఒక మౌక్తిక ప్రపంచం.

వేయి కెరటాలతో నిరంతరం తీరాన్ని చేరే ప్రయత్నం చేసే సముద్రం మానవ జీవన ప్రస్థానానికి, అస్తిత్వ వేదనకు సంకేతార్థం.

సహస్ర వత్సరాల మానవ చరిత్ర, నాగరికతల ప్రస్థానానికి వాహిక సముద్రం.

కాని ఇక్కడ నేను చూసింది వేరు.

ఇక్కడ సముద్రం ఒకప్పుడు మత్స్యకారుల దేవత.

ఈ రోజుకీ పడవ ఎక్కి సముద్రం మీదికి వేటకు వెళ్ళేముందు వీరు "సంద్రం తల్లి"కి దణ్ణం పెట్టుకుంటారు.

కాని ఇప్పుడు సముద్రం కార్పొరేటైజ్ చేయబడిన దేవత.

పదేళ్ళ క్రితం నేను ఇక్కడికి వచ్చిన నాటికీ, నేటికీ గ్రామం తన స్వయం ప్రతిపత్తిని కోల్పోయి, బహుళ జాతి కంపెనీల పరం అయింది.

గ్రామంలో కోల్పోయిన శాంతి, జీవన భద్రత కనిపిస్తున్నాయి. చాలామంది జాలరులున్న ఈ గ్రామం చుట్టూ సముద్రంపై పరిభ్రమిస్తూ విదేశీ ట్రాలర్‌లు (చేపలు పట్టే పడవలు) వందలాదిగా చేపల్ని దోచుకుపోతూ సంస్థలు.

వారం రోజులుగా గమనిస్తున్నాను.

జాలరుల నాయకుడు సత్తెయ్య, తమ బృందాలతో సముద్రం మీదికి వేటకు వెళ్ళడం, ఖాళీ చేతులతో, శూన్య ముఖాలతో తిరిగి రావడం జరుగుతోంది.

మర పడవల్లో వచ్చిన ఆధునిక జాలరులు దోచుకుపోయే మత్స్య సంపద – తమదైనా వారసత్వ వృత్తిలో ఉండి ఏమీ చేయలేకపోతున్న అమాయకులు వారు.

నాకనిపించింది – రాజుగారి ఏడుగురు కొడుకులూ వేటకు వెళ్ళి ఏడు చేపలు తెచ్చారు. వారికే తలా ఒక చేప అయినా దొరికింది. కాని వీరికి ఏ చేపా దొరకలేదే – అని.

ఆధునిక రాజులు చేపలన్నీ పట్టుకుపోతే చేపలు పట్టే వారికి మిగిలినది ఉప్పు నీరు. ఉప్పటి కన్నీరు.

ఆనంద భాస్కరం రాసాడు "పోరాటం" గురించి –

*"నీ కుడిచేత్తో బాట చేస్తూ*
*విత్తనాలు చల్లుతూ*
*నీ పాదాలు, ప్రగతి దారుల్లో నడుస్తూ*
*నీ పెదాలపై ఎరుపు వర్ణపు పాట మీటుతూ*
*నీ పద్యాలు నవాజం తోటలో వికసిస్తూ–" అని.*

ఇక్కడ ఈ జాలరులు చేసేది అటువంటి పోరాటమే. మొదట వీరు బహుళజాతి సంస్థల ట్రాలర్లు రాకూడదని పోరాటం చేశారు. కాని ప్రపంచీకరణలో భాగంగా అది జరిగింది. వీరు ఆ పరిణామాన్ని ఆపలేకపోయారు. కులవృత్తులను, గ్రామీణ శ్రామిక వృత్తులను రక్షించవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధమైన విధానాలు చేపట్టడం వలన ఈ గ్రామీణ వృత్తులు, శ్రామిక వృత్తులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ధ్వంసమయ్యే పరిస్థితి వచ్చింది.

ఇది ప్రపంచీకరణ, ఉదారీకరణ తెచ్చిన విషాదం.

❋ ❋ ❋

ప్రాతః సమయం.

సముద్రం మీద నుండి చల్లని గాలులు వీస్తున్నాయి.

పెరట్లో వేపచెట్టుపై పక్షుల కబుర్లు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ముందుమాట

**ఒ**క సూరిబాబు థియేటర్లో సినిమా చూస్తుండగా మీద పంఖా పడింది. థియేటర్ యజమాని వీరబాబు అతణ్ణి హాస్పిటల్లో జేర్పించి వైద్యం చేయించాడు. సూరిబాబు ఇంకా తృప్తి పడకపోతే అతడి అప్పులు తీర్చాడు. కూతురి పెళ్ళి చేసాడు. కొడుక్కి ఉద్యోగం వేయించాడు. ఐనా సూరిబాబు నసుగుతుంటే, ఇంకా ఏంకావాలని నీరసంగా అడిగాడు. 'అప్పుడు సినిమా పూర్తిగా చూడలేదు కదా - నా టికెట్టు డబ్బులు వాపసు ఇప్పిస్తే...' అంటూ నీళ్ళు నమిలాడు సూరిబాబు. రిజర్వేషన్లకు నిర్దేశించిన గడువు పెంచాలనీ, రిజర్వేషన్ల పరిధి విస్తృతం చేయాలనీ- చేసే వివిధ రాజకీయ పక్షాలు అలజడీ- వెనుకబడ్డ కులాలు రిజర్వేషన్‌కోసం ఒకదానినొకటిచేసే సవాళ్ళూ- మాకీకథను గుర్తు చేస్తుంటాయి. ఐతేకథలో సూరిబాబు థియేటరు యజమాని నుంచి ఎన్నో ప్రయోజనాలు పొంది బాగుపడి కూడా దురాశకు పోయాడు. కానీ స్వరాజ్యమొచ్చి అరవైఏళ్ళు, రాజ్యాంగమొచ్చి యాభై ఏడేళ్ళు గడిచినా- వెనుకబడ్డ కులాలింకా వెనుకబడే ఉన్నాయి. లోపం ప్రభుత్వానిదా, రాజ్యాంగానిదా, వ్యవస్థదా, రాజకీయానిదా అన్న చర్చ అప్రస్తుతం. యుద్ధంలో నాశనమైన జర్మనీ, జపాన్- పదేళ్ళు తిరక్కుండా పూర్వపు టౌన్నత్యాన్ని సాధించాయి. స్వరాజ్యం సాధించిన 44 సంవత్సరాల తర్వాత మన దేశం పుంజుకుని ప్రపంచదేశాల్లో ప్రతిష్ఠాత్మకమైంది. ఈ రెండూ రిజర్వేషన్ లేకుండానే జరిగాయి. వెనుకబడ్డ కులాలకు రిజర్వేషన్ అవసరమేననుకుంటే- అందుకెన్ని సంవత్సరాలు కావాలో చెప్పగల శ్వేతపత్రం, యాక్షన్ ప్లాన్ ఎవరైనా రూపొందించారా? రాజకీయ ప్రయోజనాలకు స్టాప్‌గాప్ అరేంజిమెంటుగా కొనసాగే రిజర్వేషన్‌వల్ల వెనుకబడ్డ కులాలకు నిజంగా ప్రయోజనముంటుందా? ఈ ప్రశ్నలకు బదులివ్వాల్సింది అగ్రకులాలూ కాదు, రాజకీయ వాదులూ కారు. వెనుకబడ్డ కులంలో పుట్టి వెనుకబడ్డవారికోసం ఆలోచిస్తూ, జాతీయ స్థాయిలో వారికి నాయకత్వం వహించేవారే అందుకు పూనుకోవాలి. అలా అనుకునే- బహుజన సమాజపార్టీ అధినేత మాయావతి- తన మద కరీంద్రము డిగ్గి, ఎదురైన అగ్రకులాలకూ, దళితులకూ కేలూతనిచ్చి- 'బ్రాహ్మణుడి శంఖనాదం, మదగజం ప్రగతిపథం' అంటూ నినదించి- ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ఊహించని విజయం సాధించింది. మాయావతి చిత్తశుద్ధి మున్ముందు తేలగలదు. కానీ ప్రజలు కోరే సామరస్యానికి యూపీ ఎన్నికలొక మహా సూచన. అవకాశవాద రాజకీయవాదులకు హెచ్చరిక. ఆమె హయాంలో దళితులు విదళితస్థితిని దాటి మహోన్నత దశను చేరుకునే కాలం దగ్గర్లో ఉన్నదని ఆశిద్దాం.

- వసుంధర

# సాహితీ వైద్యం

నిర్వహణ: వసుంధర



## ఉత్తరాలు

టి. యస్., మదనపల్లె

"...1998లో నా కథకు 'కథాపీఠం' పురస్కారం లభించింది. ఈ పురస్కారానికి తిరిగి ప్రయత్నించవచ్చా?..."

❁ తప్పక ప్రయత్నించవచ్చు. మీకు మా శుభాకాంక్షలు.

"...నా పుస్తక-లకు పరిచయాలూ, సమీక్షలూ నాకు కొత్త కాదు. కానైతే మే నెలలో నా పుస్తక పరిచయానికి మీరుపయోగించిన పదజాలం, పరిచయం చేసిన విధానం నాకు సరికొత్తవి..."

❁ సహృదయత చదవడం వరకే. స్పందన గొప్పతనం మీ పుస్తకానిదే.

"...ఇతరుల రచనలు చదవలేని, చదివినా స్పందించలేని ఒక వింత స్తబ్ధత ప్రస్తుతం తెలుగు రచయిత(త్రు)లలో నెలకొని ఉండడం వాస్తవం. అలాగే సద్విమర్శకుల కొరత. గ్రూపులు కట్టుకుని ఒకర్ని మరొకరు పొగుడుకుంటూ కృత్రిమమైన ఏదో వాతావరణమేర్పడిన ఈ పరిస్థితుల్లో మీ అభినందన నాకు ఎడారిలో ఒయాసిస్సే అయింది..."

❁ ఒకటి రెండు దశాబ్దాల క్రితం 'మార్తాండుడు' అనే విమర్శకుడు- 1970లలో జ్యోతి నవలానుబంధంగా వచ్చిన మా నవల 'పెళ్ళి చేసి చూడు' చదివి అనూహ్యంగా స్పందించి- అసలిప్పటికీ ఇలాంటి నవలలొస్తున్నాయా అంటూ 'పల్లకి' పత్రికలో కాబోలు ఒక పేజీ వ్యాసంలో ప్రశంసల వర్షం కురిపించారు. మా గురించి కానీ మా ఇతర రచనల గురించి కానీ ఏ మాత్రమూ తెలియదని వారావ్యాసంలో పేర్కొన్నారు. చాలాకాలం తర్వాత ఒక అభిమాని ద్వారా ఆ వ్యాసం మాకు అందినప్పుడు మాకు కలిగిన స్పందన ఈనాటి సాహితీవైద్యం పుస్తక పరిచయాలకు 'ప్రేరణ' కావచ్చునేమో. వారెవరో ఇప్పటికీ మాకు తెలియదు. ఇటీవలే ఒకటి రెండు మాసాల క్రితం అసమాన రచయిత ముళ్ళపూడి వెంకటరమణ చెన్నై నుంచి ఫోన్‌చేసి అదే నవలను ఆకాశానికెత్తేస్తూ ఎస్టీడీ బిల్లు లెక్క చేయకుండా మాట్లాడారు. ఎప్పట్నించో ఆయన రచనలను ఆరాధించే మాకు- ఆయనతో సంభాషించే అవకాశం అలా వెతుక్కుంటూ రావడం ఆశ్చర్యానందాలతో నిండిన షాక్. ఈ రెండు సందర్భాలనూ బట్టి- ఎప్పట్నించో ఎందరో మహానుభావులు తమకు సత్సాహిత్యమనిపించిందాన్ని అభినందిస్తూనే ఉన్నారనీ, వారిలో లబ్ధప్రతిష్ఠులూ ఉన్నారనీ స్పష్టమౌతోంది. వారిని ప్రేరణగా తీసుకుని, వారికి మాత్రమే గుర్తింపునిస్తూ- కుహనా విమర్శకులను

**ముఖ్యగమనిక ::: :::** **'సాహితీ వైద్యం'**కి సంబంధించిన ఉత్తరాలు, కథలు మొదలైన వాటిని మళ్ళీ ప్రకటించే వరకూ 'రచన' చిరునామాకే పంపాలి. కవరు మీద **'సాహితీవైద్యం'** శీర్షికకు అని స్పష్టంగా రాయాలి. --సం॥

పట్టించుకోవడం మానేద్దాం. ఐతే ప్రశంస మాత్రమే విమర్శ కాదనీ, తార్కికమైన అభిశంసనను ఆమోదించడంలోనే ప్రగతికి వీలుంటుందనీ కూడా గుర్తుంచుకుందాం. మా విమర్శకు మీరిచ్చిన విలువ మా బాధ్యతను పెంచింది. ఇక మా 'పుస్తక పరిచయం' విషయానికొస్తే- ఉన్నమాట ముఖంమీద చెప్పనిదే ఆంజనేయుడంతటివాడు తన ప్రతిభకు మెరుగులు పెట్టడన్న పురాణకథలోని గుప్తాంశమిదే. సమర్థుల్ని ప్రశంసించడంలో సమాజ హితముంది.

"...జనవరిలో రిటైర్ అవుతాను. మధ్యతరగతి జీవిగా నాకున్న కొన్ని కుటుంబ బాధ్యతల నిర్వహణకు మరో మూడు మాసాలు పట్టవచ్చు. ఆ పై నేనూ మీలాగా నిశ్చింతగా చదవడం, వ్రాయడం చేయగల్గుతాను- ఆరోగ్యం సహకరిస్తే! అదే నా ఆశ, ఆకాంక్ష..."

❁ 'మాలాగా నిశ్చింతగా' అన్నారు కాబట్టి మీకు కొన్ని వ్యక్తిగత వివరాలివ్వక తప్పదు. అపరాధపరిశోధన, పిల్లల పత్రికలతో సహా అన్ని పత్రికల్లోనూ మా రచనలు పుంఖానుపుంఖాలుగా వస్తున్నప్పుడు- ఆరుగురు చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు, ఇద్దరు తమ్ముళ్ళ చదువు, తలిదండ్రుల పోషణ వగైరా బాధ్యతలతో- ఆదాయానికి ఏ మాత్రమూ అందని ఖర్చులు మావి. రచనలో సాహితీ వైద్యం బాధ్యతలు స్వీకరించేనాటికి ఇంకా పన్నెండు సంవత్సరాల సర్వీసుంది. ప్రస్తుతం మాకున్న ప్రధాన వ్యాసంగాలకై- సాహితీసేవని మినహాయించగా- రోజుకు 8 గంటలు తక్కువ కాకుండా పని. పైగా సాహితీవ్యాసంగంలో ఆర్థిక ప్రయోజనం ఎప్పుడూ అంతంతమాత్రమే. ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే- మనిషి కృషికి సహకరించేది నిశ్చింత కాదు, మనమిచ్చే ప్రాధాన్యం. మనకు ప్రధానమనిపించే కృషిని వాయిదావెయ్యడం ఊపిరిని వాయిదావెయ్యడం వంటిదే. జీవితంలోలాగే సాహితీజీవనంలోనూ గడిచిన క్షణం వెనక్కి రాదు. అనుభవాలకూ, అనుభూతులకూ మనం స్పందించే తీరు క్షణక్షణానికీ మారుతుంది. మనదైన వర్తమానంలో చేయాల్సిన విధులను మనదౌనో కాదో

## అమెరికాలో వసుంధర

వసుంధర దంపతులు డిసెంబర్ దాకా అమెరికాలో వారి అబ్బాయి దగ్గిర ఉంటారు. అక్కడి మిత్రుల, పాఠకుల, రచయితల సౌలభ్యం కోసం వారి చిరునామా:

VASUNDHARA, C/O J.S. KAMAL, 29 MULLEN DR., SICKLERVILLE, NJ 08081

Ph : 215-837-4496; e-mail : vasumdhara@gmail.com

తెలియని భవిష్యత్తుకోసం వాయిదా వెయ్యకూడదన్నది మా సిద్ధాంతం. ఇక ఆరోగ్యమంటారా- సమాజశ్రేయస్సు దృష్ట్యా భగవంతుడు తమబోంట్లకు ఆరోగ్యాన్ని వరంగా ప్రసాదిస్తాడని మా నమ్మకం. ఆపైన సంకల్పబలముండనే ఉన్నది. మీకు మా శుభాకాంక్షలు.

**టి.ఎస్, గుంతకల్లు**

"...రచన-కౌముది కథలపోటీకి పంపిన నాకథ వారి నిబంధనల కారణంగా తిప్పి పంపలేదు. పోటీ గడువుకు ఒక్కరోజు ముందు మాత్రమే కథను 'రచన'కు పంపడం జరిగింది. బహుమతి పొందలేకపోయిన కథల్లో నా కథ చేరినట్లా, లేక సరైన సమయానికి చేరక మామూలు ప్రచురణల విభాగ పరీక్షలో నాకథ చేరినట్లా- అన్నది అర్థంకాలేదు. కథపై మీ అభిప్రాయం చెబితే మీ సూచనలు పాటించి వేరే పత్రికకు పంపగలను..."

❁ పైపోటీలో బహుమతికి పరిశీలించిన కథల జాబితాలో మీ కథ కూడా ఉంది. మీ కథపై 'టూకీగా' మా విశ్లేషణ చూడగలరు.

**ఏ., హైదరాబాదు**

"...మే 2007 ఆంధ్రభూమి మాసపత్రికలో ప్రచురితమైన 'దొంగ' కథ దేవరకొండ బాలగంగాధర తిలక్ కథకు యథాతథంగా కాపీ. ప్రస్తుతం తిలక్ కథల పుస్తకం బుక్ షాపుల్లో దొరుకుతోంది. చాలామంది నాకులాగే ఈ విషయం పత్రిక దృష్టికి తీసుకొస్తారని నమ్ముతున్నాను..."

❁ పత్రికా సంపాదకులకు తెలుగు సాహిత్యంలో వచ్చిన రచనలన్నింటితోనూ పరిచయముండాలని లేదు. ప్రచురణకు పరిశీలనార్థం స్వీయరచనను మాత్రమే పంపడం రచయిత నైతిక బాధ్యత. హామీపత్రం ఇచ్చేటప్పుడు నిజాయితీ పాటించాలి. ఈ రెంటితో పాటు- తిలక్ గారి కథల్లో ప్రశస్తమైన 'దొంగ'ను దొంగిలించడం, కనీసం మార్పులైనా చేయకపోవడం- రచయితకు వివేకమూ లోపించిందని తెలియజేస్తుంది. ఎన్నిక చేసినవారికది తిలక్ గారి కథ అని తెలియకపోయినా- ప్రచురణార్హంగా భావించడం వారి ఎన్నిక స్థాయికీ, తిలక్ స్థాయికీ మచ్చుతునక కాగలదు. మీరూహించినట్లే చాలామంది ఆ విషయం పత్రిక దృష్టికి తీసుకుని రావడమూ- వారు 'దొంగ'ను పట్టిచ్చినందుకు పత్రికాముఖంగా ధన్యవాదాలు చెప్పడమూ జరిగింది.

"...ముక్కూ ముఖం తెలియని అబ్బాయిలు ఫోన్‌చేస్తే ప్రేమంటూ వెర్రిగా పరుగులెత్తడాన్ని నిరసిస్తూ శివల పద్మ మే 8 ఆంధ్రభూమి వారపత్రికలో వ్రాసిన కథలో ఆడపిల్లలకి గొప్ప సందేశముంది..."

❁ ఏ తప్పుకైనా బొమ్మా, బొరుసూ ఉంటాయి. అబ్బాయి అమ్మాయిని మోసగించాడా, అమ్మాయి అబ్బాయిచేత మోసగించబడిందా అన్నది- తానోడి నన్నోడెనా, నన్నోడి తానోడెనా అన్న ద్రౌపది ప్రశ్నకు తీసిపోదు. మోసగించబడడంలో అమ్మాయి బాధ్యత కూడా ఉంటుందని తెలియజెప్పిన రచయిత్రిని అభినందిద్దాం.

"...మే 2007 రచనలో 'ఆ తోటలో ఆరాధనాలయం' నవలలో 'అమెరికా అమ్మాయిలు పవిత్రతకి, శీలానికి ప్రాధాన్యమివ్వరు' అని తల్లి అంటే 'ఎక్కడి పిల్లలైనా అంతే! వాళ్ళు నిజాన్ని దాచరు. మన వాళ్ళు దాస్తారు' అని కొడుకు బదులిస్తాడు. ఇది అక్షరాలా నిజం..."

❁ ఆదినుంచీ అవకాశవాదానికి పెద్ద పీట

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




రచన : కవికొండల వేంకటరావు
**జననం : 20-7-1892 (శ్రీరంగపట్నం)**
**మరణం : 4-7-1969 (గుంటూరు)**




"ఈ రోజుల్లో అసలు భిక్షకు పిల్చే వారే లేరు" అంటూ సాములవారు తన యొక్క ఖాళీ చేసిన టిఫిన్ కారియర్ రైలు బండిలో బల్ల కిందకు తోసి, బల్ల మీద పండుకున్నాడు.

ఆ యెదురు బల్ల మీదనే, "అసలు వంటకు పిల్చేవాళ్ళున్నారా అండీ! ఈరోజు మాదిరి" అంటూ వితంతువు తన యొక్క బూరుగు దూది తలగడా, పూలగుడ్డ తొడు గుది, పైకి తీసి తలకిందెట్టుకు పడుక్కుంది.

ఆ బండిలో వారిద్దరి మధ్యనూ సంభాషణ జరగటానికి ఓం ప్రథమం అదే అనుకోండి పాఠకులు!

రైలు మంచి స్పీడ్‌లో పోతూ వుంది. "ఝుంచకర", "ఝుంచకర" అనే చక్రాల చప్పుడుతో పాటు ఎన్నో యితర చప్పుళ్ళు. పట్టాల రాపిడి రంయి, యింజన్ యీల బంయి, గాలి గంయి – అన్నీ కలిసి మేళం గావిస్తూ బండి నడిపిస్తూ వున్నాయా అన్నట్టుంది. పూరీ ప్యాసెంజర్ అది. రేత్రివేళ తుని ఆ ప్రాంతాన్ని చీకటి పడింది. బండిలో లైట్లు వెలుగుతున్నాయి.

స్వాములవారూ, వితంతువూ – ఇద్దరూ ఒక పెట్టిలో పైని చెప్పిన పంపిణీగా మిగిలిపోయి, ఒకరినొకరు పలకరించుకోకుండా, పులకరించుకోకుండా వున్నారూ అంటే అంతక్రితం ఆ పెట్టెలో చాలామంది ఎక్కి, చాలామంది దిగి, ఎక్కడో ఆ యిద్దరి మట్టుకు వుండిపోయి యింకా తమ తమ గమ్యస్థానాల కోసం నిరీక్షిస్తూ వున్నారు అని మనం అనుకోవలసి వుంటుంది. రైలు పెట్టి కావించే జనం వడపోత వొక్కొక్కప్పుడు బహు చిత్రమైనదిగా అనిపిస్తుంది. ఆ విచిత్రపు వడపోతల్లో ఈ వడపోత వొకటి.

"అయితే నీవు వంటలక్కవు అన్నమాట" అన్నాడు స్వాములవారు.

"అవునండీ! ఇలా పనిలేక, ఏ మహారాజైనా పోషిస్తాడేమో అని ఎదురుచూస్తూ రైళ్ళట్టుకు తిరుగుతున్నాను" అంది వితంతువు.

స్వాములవారు, ''బూరుగు దూది తలగడా తలకిందెట్టుకు తిరిగే వంటలక్కను చూడ్డం యిదే మొదటి తఫా నా జీవితంలో" అన్నాడు.

"నాకూ ఇదే మొదటి తఫా సుమండీ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ఆంగ్లంలో
# రాచకొండ విశ్వనాథశాస్త్రి కథలు

రావిశాస్త్రిగారి కథలు ఓ ఇరవై దాకా ఆంగ్లంలో అనువదింపబడి ప్రచురింపబడ్డాయి. వాటన్నింటినీ పుస్తక రూపంలో ప్రచురించే ప్రయత్నం జరుగుతోంది. ఆ పుస్తకాన్ని ఈ సంవత్సరం జూలై, 30న విడుదల చేయాలన్నది సంకల్పం.

అయితే -

అలా అనువదింపబడిన కథల్లో ఈ క్రింది కథల అనువాదాలు లభ్యం కాలేదింకా:

**కోర్టుకు రాని సాక్షులు**

**మూడు స్థలాల్లో....**

**కార్నర్ సీటు** *(1954-55 ప్రాంతాల్లో ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియాలో ప్రచురితం)*

**జరీ అంచు తెల్లచీర** *(ఆచంట జానకిరామ్‌గారు అనువదించగా 1964-65 ప్రాంతాల్లో ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియాలో ప్రచురితం)*

వీటి ఆంగ్లానువాదాలు ఎవరివద్దనైనా లభ్యం అయితే ఈ క్రింది చిరునామాకు పంపవలసిందిగా కోరుతున్నాము. ఇవేకాక మరేమైనా ఆంగ్లానువాదాలు లభ్యమైతే వాటి వివరాలు కూడా తెలియజెప్పగలరు.


**N.S. RACHAKONDA**
*'Rachakonda Residency'*
15-12-15; Krishna Nagar
Maharanipeta
VISAKHAPATNAM -530 022.
Ph : 0891 - 6671471


- సంపాదకుడు



# రాచకొండ రచనా పురస్కారం



రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి రచనా మార్గాన్ని అనుసరించి కథా రచనలు చేసిన, చేస్తూ ఉన్న రచయితలకి ప్రతియేటా పురస్కారంగా 5000 రూ॥; దారి, వసతి ఖర్చులకుగాను 1000 రూ॥ - వెరసి అక్షరాల 6000 రూ॥ ఇవ్వటానికిగాను "*రాచకొండ రచనా పురస్కార సమితి*" ఏర్పడింది. దీనికి అధ్యక్షులు కాళీపట్నం రామారావుగారు, కార్యదర్శి 'రచన' శాయిగారు, కోశాధికారి కవనశర్మగారు. ప్రతీ సంవత్సరం సాహితీ అభిమానులు సూచించిన పేర్లను పరిశీలించి పై ముగ్గురు పురస్కారం ఎవరికివ్వాలన్నది నిర్ణయిస్తూ వస్తున్నారు. ఇప్పటికి 1998లో భూషణం గారికి; 1999లో (శ్రీమతి) బీనాదేవిగారికి; 2000లో పతంజలిగారికి; 2001లో కేతు విశ్వనాథరెడ్డిగారికి; 2002లో డా॥ కేశవరెడ్డిగారికి; 2003లో వివినమూర్తిగారికి, 2004లో సొదుం జయరాంగారికి; 2005లో సింగమనేని నారాయణగారికి; 2006లో 'అర్నాద్' గారికి; 2007లో తుమ్మేటి రఘోత్తమరెడ్డిగారికి ఈ పురస్కారాలు ఇచ్చాం. 2008కి గానూ శ్రీ ఎ. అప్పలనాయుడుగారు ఈ పురస్కారానికి ఎంపిక చేయబడ్డారు. మామూలుగా ఈ పురస్కారం 2008 ఫిబ్రవరిలో జరిగే 'కథానిలయం' వార్షికోత్సవ సభలో ఇవ్వాల్సి ఉంది. అయితే -

కొందరు రావిశాస్త్రి అభిమానులు తలపెట్టిన '*రాచకొండ విశ్వనాథశాస్త్రి సమగ్ర సాహిత్యం*' ప్రచురణ పనులు చురుకుగా పూర్తవుతున్నాయి. దాని ఆవిష్కరణ, బహుశః, హైదరాబాద్‌లో జూలై 30న జరుగుతుంది. అదే వేదిక మీద '*రాచకొండ రచనా పురస్కారం*' అందజేయడానికి నిర్ణయించడమైంది.

అభిమానులిచ్చిన విరాళాల్లో ఖర్చులు పోనూ మిగిలిన సొమ్ము **FD** లలో వేస్తున్నాం. ఇప్పటికి 51,000 రూ॥ వేసాం. శ్రీకాకుళంలో ఉన్న కెనరా బ్యాంక్‌లో **(SB A/c No 7797)** "*రాచకొండ రచనా పురస్కారం*" పేరిట **Account** ఉంది.

## తెలుగు కథాభిమానులకో విన్నపం

ఈ పురస్కార నిధి విషయంలో మీకు తోచిన సహాయం అందజేయ మని అర్థిస్తున్నాం. చెక్కులు, డ్రాఫ్టులు "*రాచకొండ రచనా పురస్కారం*" పేరిట, "*శ్రీకాకుళం*"లో చెల్లింపబడే విధంగా, పంపమని కోర్తున్నాం.

మాలో ఎవరికైనా మీరు నేరుగా మీ విరాళం అందించవచ్చు

**కాళీపట్నం రామారావు**
విశాఖ బ్యాంక్
'ఎ' కాలనీ
శ్రీకాకుళం - 532 001

**వై. వి. ఎస్. ఆర్. ఎస్. తల్పశాయి**
1-9-286/3,
విద్యానగర్
హైదరాబాద్ - 500 044

**కవన శర్మ**
H.No. 53, 6th Main,
తాతానగర్, కొడిగె హళ్ళి,
సహకార్ నగర్ (పోస్ట్)
బెంగుళూరు - 560 092





సైజు : 1/8 రాయల్; పేజీలు : 786; వెల : రు. 400/- US $ 40

రమణీయ ప్రచురణలు
4 గ్రీన్‌వేస్ రోడ్ Extn. R.A.పురం
చెన్నై. 600028
Phone (044)24937109

పంపిణీదారులు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్ • అబిడ్స్
హైదరాబాద్. 500001




## రమణీయ భాగవత కథలు

చెప్పినది : ముళ్ళపూడి వెంకటరమణ;
ప్రచురణ : రమణీయ ప్రచురణలు, చెన్నై; పేజీలు : 777;
మూల్యం : రూ. 400 /-; ప్రాప్తిస్థానం: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు

**రే**ఖా, వర్ణ చిత్రకారుడిగా 'బాపు' అనబడే శ్రీ సత్తిరాజు లక్ష్మీనారాయణ, అక్షర శిల్పిగా శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ ఆంధ్ర పాఠక లోకానికి అయిదు దశాబ్దాలకు పైగానే సుపరిచితులు. బొమ్మ కథకి ఓ అలంకారమన్న భావనతో, బొమ్మ ఓ కథని చదివిస్తుందనే నమ్మకంతో – 20వ శతాబ్దంలో పత్రికా రంగంలో కథా కవితా ప్రక్రియలతో బాటు చిత్రలేఖనం కూడా ఓ భాగమైపోయింది. చందమామ, బొమ్మరిల్లు లాంటి పిల్లల మాసపత్రికలు కథ పొడుగుతా పేజీకొక బొమ్మ ముద్రించి ప్రాచుర్యం పొందగా, శీర్షికతో చిత్రాన్ని మేళవించి ప్రచురించడానికి అప్పటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలు ముందడుగు వేశాయి. 'భారతి' మాసపత్రికలో కథలకి బొమ్మలుండేవి కావు. అయితే ఈ రోజు బొమ్మలేని కథ వైపు దృష్టి సారించడానికి పాఠకుడు ఓ చిన్న ప్రయత్నం చెయ్యాల్సిందే. తన బొమ్మలతో సాహిత్య ప్రక్రియల్ని అలంకరించినపుడు పాఠకులూ, ప్రచురణకర్తలూ, ముఖ్యంగా రచయితలూ సంతోషించే స్థాయికి ఎదిగిన బాపు – వ్యంగ్య, హాస్య సాహిత్య సృష్టిన తన అక్షరాలతో అవలీలగా సాధించగల ముళ్ళపూడి వెంకటరమణ – యిద్దరూ జత కట్టడం ఆంధ్ర పత్రికా రంగానికీ, పాఠక లోకానికీ, సాహిత్య సృష్టికర్తలకూ ఓ వరమే అనుకోవాలి.

ధారావాహికంగా ప్రచురింపబడే బొమ్మల కథలతో గట్టి పడిన ఈ జంట సృజనాత్మకత – చలన చిత్ర నిర్మాణంలోనూ సాహసమై, ప్రయోగాత్మకమైన మార్పులకు నాంది పలికి, తెలుగు చలన చిత్ర ప్రేక్షక లోకానికి సుమనోహరమూ, ఆరోగ్యకరమూ అయిన చిత్రాల్ని ప్రసాదించింది.

'ఈనాడు' టీవీ వారు ప్రసారం చేసిన భాగవతాన్ని బుల్లితెర మీద చూస్తున్నప్పుడు సృష్టికర్తలిద్దరూ ప్రతిదృశ్యం వెనుకా కనబడ్తూనే ఉంటారు. యిప్పుడు శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ పుస్తకరూపంలో తీసుకువచ్చిన ఆ భాగవత కథల్లో ప్రతి వాక్యానికీ మధ్య దృశ్యం కదలాడుతోనే ఉంటుంది, అందులో బాపు కనబడ్తూనే ఉంటాడు.

నారద ప్రసక్తి లేని పురాణం అరుదు. త్రేతాయుగంలో రామకథ కల్పనకి వాల్మీకిని ప్రోత్సహించిందీ, ద్వాపర యుగంలో వ్యాసుడు వ్రాసిన మహాభారతానికి అనుబంధ గ్రంథంగా భాగవతాన్ని రచించమని అదే వ్యాసుని బలవంతం చేసిందీ నారదుడే. మహాభారతంలో పాండవ పక్షపాతిగా వ్యవహరించిన కృష్ణుడు మంచిని సాధించడానికి ఎన్నో (మాయ) ఉపాయాలను పాండవులకు చెబ్తూ, కౌరవుల కుటిల రాజకీయాలకు అడ్డు వేసి, కురుక్షేత్ర సంగ్రామంలో పాండవులకు విజయం చేకూరుస్తాడు. ఆ కృష్ణుని అవతార స్వరూపం మహాభారతంలో అసంపూర్తిగానూ, అపరిపక్వంగానూ ఉన్న కారణంగా, విష్ణుగాథల్ని సంపూర్ణ తత్వంతో వ్రాయవల్సిందిగా నారదుడు వ్యాసునికి హితోపదేశం చేయగా, భాగవత గ్రంథ రచన జరిగిందని తొలి పేజీలలో తెలుస్తుంది.

'భారతం రాజనీతి స్వరూపాన్ని తెలియజేస్తుంది. ధర్మపన్నాలూ, నీతిసూత్రాలూ జ్ఞానం కలిగించినా ఆ జ్ఞానంతో బాటు గర్వం కూడా చోటు చేసుకుంటుంది. విద్య వల్ల వినయం రావాలి. వినయం కలగాలంటే భగవంతుని పట్ల భక్తి కలగాలి. భక్తి మనిషిలోని అహంకారాన్ని రూపుమాపుతుంది' అన్న నారద ఉవాచలో ఓ చిన్న మడత పేచీ కనబడ్తుంది. (విద్యాదేవత అయిన సరస్వతీదేవి ప్రార్థన విద్యాలయాల్లో ప్రవేశబెట్టబోతే అది అలౌకికమైన చర్య అని ఎంత గొడవ జరిగిందని!).

అరాచకం, అనైతికత మితిమీరినప్పుడల్లా యుగాలలో ధర్మసంరక్షణార్థమై శ్రీ మహావిష్ణువు అవతార పురుషుడై భూమిని దర్శించి (లేదా భూమిపై జన్మించి) దుష్ట శిక్షణా, శిష్ట రక్షణా కార్యక్రమాలు చేబడ్తాడన్న భగవద్గీత సందేశ ప్రకారము – మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామన, పరుశురామ, రామ, కృష్ణావతారాల ఉదంతాలు భాగవత కథలుగా చెప్పబడ్డాయి. భాగవత రచన జరిగిన తర్వాత ఆ గాథలనన్నింటినీ – శాపగ్రస్తుడైన పాండవ వంశీకుడు పరీక్షిత్తుకు వ్యాసుని కుమారుడైన శుకుడు చెప్పిన విధంగానే, బుల్లి తెర ద్వారా నేటి ఆంధ్ర ప్రేక్షకులకు బాపు–రమణలు చెప్పడం జరిగింది.

వ్యాస విరచితమైన మూలకథ – తర్వాతి శతాబ్దాలలో అనువాదకులు చేసిన మార్పులూ, చేర్పులూ హరికథకులు మళ్ళించిన

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*